# మోక్షానికి కొనిపోయే మార్గం



యేసు - నేనే మార్గమును, సత్యమును, జీవమును;
నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు."
– యోహాను 14:6

## అందరూ పాపులే

"ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:22-23).

"నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచెను" (ఆది 6:5).

## తీర్పు తప్పదు

"మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27).

"మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" (రోమా 14:12).

"వీరు నిత్యశిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు" (మత్తయి 25:46).

## మార్పు అవసరం

"మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును ఆలాగే యుందురు" (లూకా 13:3).

"ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడు" (యోహాను 3:3).

"మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (మత్తయి 18:3).

## పుణ్యకార్యాలు రక్షించలేవు

"అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు" (ఎఫెసీ 2:9).

"మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక..." (తీతు 3:5).

## క్రీస్తు మరణం రక్షించగలదు

"లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను" (1 కొరింథీ 15:3).

"మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపము లను మ్రానుమీద మోసికొనెను" (1 పేతురు 2:24).

## క్రీస్తు రక్తం ప్రాధాన్యత

"రక్తము చిందింపకుండ పాప క్షమాపణ కలుగదు" (హెబ్రీ 9:22).

"క్షయ వస్తువులచేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తముచేత అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత విమోచింపబడితిరని మీరెరెగుదురు గదా" (1 పేతురు 1:19-19).

"ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1:7).

## పాపులకు క్రీస్తు ఆహ్వానం

"ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును" (మత్తయి 11:28).

"నా యొద్దకు వచ్చువారిని నేనెంతమాత్రమును బయటికి త్రోసివేయను" (యోహాను 6:37).

## శాశ్వత రక్షణ ఎలా?

"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" (యోహాను 1:12).

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు

Te-107

ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16).

"ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందునని ప్రవక్త లందరును ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నారు" (అపో.కా. 10:43).

"విశ్వసించు ప్రతివాడును ఈయన వలననే నీతిమంతుడుగా తీర్చబడును" (అపో.కా. 13:39).

## శాశ్వత శిక్ష ఎలా?

"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:16).

"కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండును" (యోహాను 3:36).

## విశ్వాసికి నిత్యజీవముంది

"నా మాట విని నన్ను పంపినవానియందు విశ్వాసముంచు వాడు నిత్యజీవము గలవాడు. వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడు" (యోహాను 5:24).

"నేను వాటికి నిత్యజీవము నిచ్చుచున్నాము గనుక అవి ఎన్నటికిని నశింపవు, ఎవడును వాటిని నా చేతిలోనుండి అపహరింపడు" (యోహాను 10:28).

**క్రైస్తవ సత్య గ్రంథశాల**

**ప్యాడిసన్‌పేట, తెనాలి-522 201**

Christian Truth Book Room, Paddisonpet, Tenali-522 201